# అకాల వసంతం

## కథాకదంబం



రాధిక నోరి

**Akaala Vasantham** Katha Kadambam

Radhika Nori, Talahasse, FL

First Edition: December, 2017

ISBN: 1-892408-60-0 Publication # 69

© Author

E-mail: radhikanori@yahoo.com

Copies: 500

Published by:
**Vanguri Foundation of America (Houston, TX)**
**Dr. Chitten Raju Vanguri** (President)
P O Box 1948, Stafford, TX 77497
Phone: 832 594 9054
E-mail: vangurifoundation@gmail.com

For Copies:
*in North America:*
E-mail: vangurifoundation@gmail.com

For copies in India:
**J.V. Publications**
Jyothi Valaboju,
jyothivalaboju@gmail.com, Phone: 80963 10140

**Navodaya Book House,**
Opp. Arya Samaj Mandir, Badi Chowdi, Hyderabad

And wherever good books are sold in
Andhra Pradesh & Telangana.

Price: Rs. 150 (India)

Tax Deductible Donation: US $ 25.00 (USA),

U.S Federal tax ID: 76-0444238

DTP & Type Setting:
**K. Ravi Prabha**,
Cell: 96666 08835

*Printed at:*
**Karshak Art Printers,**
Vidyanagar, Hyd.44

# కథాకదంబంలో...


| | | |
|---|---|---|
| 1. | అకాలవసంతం | 19 |
| 2. | అబ్బాయి పెళ్లి | 31 |
| 3. | పొరుగింటి పుల్లకూర | 45 |
| 4. | న్యాయం | 52 |
| 5. | సర్‌ప్రైజ్ సంతోషం | 68 |
| 6. | కాగల కార్యం గంధర్వులే తీర్చారు | 76 |
| 7. | మరో జీవితం | 98 |
| 8. | పండగ | 112 |
| 9. | మార్పు | 123 |
| 10. | పొరపాటు | 132 |
| 11. | విలువలు | 144 |
| 12. | రహస్యం | 155 |
| 13. | తికమక | 163 |
| 14. | గ్రాడ్యుయేషన్ పార్టీ | 182 |
| 15. | డిసిప్లిన్ | 190 |
| 16. | అలవాటు | 202 |
| 17. | నిజం | 208 |
| 18. | ఆలస్యం | 220 |
| 19. | నడివయసు విపత్తు | 231 |
| 20. | అల | 242 |
| 21. | రంభ ... గంగ | 254 |
| 22. | వినాయకుని విలాసయాత్ర | 269 |

# అకాలవసంతం

ప్రతి ఏడాది లాగానే ఈసారి కూడా థ్యాంక్స్ గివింగ్ హాలిడేస్ తన దగ్గర గడపటానికి రమ్మని పిలుస్తూ శంకరం కూతురుకీ, కొడుక్కీ ఇద్దరికీ ఫోన్లు చేశాడు. మిమ్మల్ని ఆశ్చర్యచకితులను చేసే ఒక సర్‌ప్రైజ్ కూడా వుందని వాళ్ళని వూరించాడు. వాళ్ళాయన కాల్‌లో వున్నాడని మానస ఒక్కతే వచ్చింది. ఉదయ్ మాత్రం భార్యని వెంటబెట్టుకుని వచ్చాడు.

సర్‌ప్రైజ్ గురించి ఫోనులో అంతగా వూరించిన శంకరం తీరా కూతురు, కొడుకు, కోడలు ఇంటికి వచ్చేసరికి ఆ సంగతే ఎత్తకపోవటం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది. అంతేకాకుండా ఎప్పుడూ శాంతంగా, నిదానంగా వుండే శంకరం ప్రతి చిన్న పనినీ ఏదో తెలియని తడబాటుతో చేయటం, అందరిలో వున్నా కూడా అన్యమనస్కంగా వుండటం – ఇదంతా సూక్ష్మగ్రాహి అయిన మానస గ్రహించింది. అయినా బయటికి మాత్రం ఏమీ అనలేదు. థ్యాంక్స్ గివింగ్ రోజున డిన్నరు టైములో ఇక ఇప్పుడైనా ఆ సర్‌ప్రైజ్ ఏమిటో చెప్తావా అన్నట్లుగా అందరూ ఆతురతతో చూస్తున్నారు శంకరం వైపు. సరిగ్గా భోజనం మొదలుపెట్టే సమయంలో డోర్ బెల్ మోగింది. దానికోసమే ఎదురుచూస్తున్నట్లు వున్న శంకరం గభాలున లేచి వెళ్ళాడు తలుపు తెరవటానికి.

టేబుల్ మీద భోజన పదార్థాలన్నీ సర్దుతున్న మానస, సునీత "ఇంకా ఎంతసేపు? ఆకలి దంచేస్తోంది" అంటూన్న ఉదయ్ వులిక్కిపడేలా శంకరం ఒక అమెరికన్ యువతితో ఆ రూములోకి అడుగుపెట్టాడు.

"లిండా! దీజ్ ఆర్ మై చిల్డ్రన్, ఉదయ్ అండ్ మనూ, షి ఈజ్ మై డాటరిన్లా సునీత. సునీతా, ఉదయ్, మనూ! దిస్ ఈజ్ మై ఫ్రెండ్ లిండా" అంటూ ఒకరికొకరిని పరిచయం చేశాడు శంకరం.

అందరితో కరచాలనం చేసి మానస పక్కన కూర్చుంది లిండా. మానస, సునీతలతో మెల్లగా కబుర్లు చెప్పటం మొదలెట్టింది. మధ్య మధ్యలో ఉదయ్‌ని కూడా పలకరిస్తోంది. మానస, సునీత ఆమెతో సంభాషిస్తూనే ఆమెను బాగా గమనిస్తున్నారు.

లిండా వయసు 43-46 మధ్య వుండవచ్చు. కానీ చూడటానికి ఇంకా చిన్న వయస్సులో వున్నట్లు కనిపిస్తోంది. సన్నగా, పొడుగ్గా, నాజూగ్గా వుంది. భుజాల వరకూ నీట్‌గా కట్ చేసిన జుట్టు వత్తుగా, ఏదో మెరుపుతో పట్టులా, మెత్తగా మెరుస్తోంది. గొంతు సన్నగా తీయగా వుండి, మాటలు మృదువుగా, ప్రేమగా వున్నాయి. ఎంతసేపు విన్నా ఆమె మాటలు విసుగు పుట్టించటం లేదు. ఇంకా ఇంకా వినాలనిపిస్తోంది. కాసేపయిన తరువాత లిండా ఇంక వెడతానని లేచింది.

మరచిపోయిన ఆకలి అందరికీ అప్పుడు గుర్తొచ్చింది. భోజనం చేసి వెళ్ళమని లిండాని అందరూ బలవంతం చేశారు. థ్యాంక్స్ గివింగ్ హాలిడేకని వచ్చిన తనవారందరూ ఇంటి దగ్గర తనకోసం వెయిట్ చేస్తూ వుంటారని, ఇంకో రోజు తప్పకుండా భోజనానికి వస్తానని, ఆ రోజుకి మాత్రం తనని క్షమించమని లిండా చాలా మర్యాదగా అందరికీ సమాధానం చెప్పింది. చివరికి అందరి దగ్గరా సెలవు తీసికొని, వెళ్ళేముందు అందరినీ తన ఇంటికి రమ్మనమని ఆహ్వానించింది. "శంకర్, ప్లీజ్ డు నాట్ ఫర్‌గెట్ టు బ్రింగ్ దెమ్ టు మై హౌస్ టుమారో" అంటూ శంకరానికి మరీ మరీ చెప్పి వెళ్ళిపోయింది లిండా.

ఆమె వెళ్ళిపోయిన వెంటనే సందడంతా పోయినట్టు ఒక్కసారి వాతావరణం అంతా నిశ్శబ్దంగా మారిపోయింది. అందరూ డైనింగ్ టేబుల్ దగ్గరకి యాంత్రికంగా నడిచారు. "నాన్న ఇస్తానని చెప్పిన సర్‌ప్రైజ్ ఏమయి ఉంటుంది? సడెన్‌గా లిండాని పరిచయం చేయటంలో ఏమిటి ఆ ప్రత్యేకత? ఆమెనా నాన్న ఇవ్వబోయే సర్‌ప్రైజ్? ఛ.. ఛ... అలా ఏమీ కాదు. ఏదో స్నేహితురాలని పరిచయం చేశారు

# పొరుగింటి పుల్లకూర

న్యూయార్క్

**నా** ప్రియమైన నిత్యా,

చాలా రోజులైంది కదూ నీకు ఇలా వుత్తరం రాసి! రెండు మూడేళ్ళ క్రితం అనుకుంటాను నీకు పెద్ద వుత్తరం రాశాను. ఆతర్వాత ఎన్నోసార్లు నీకు రాయాలనుకోవటం, కానీ ఇంతలోనే బద్ధకంతో రోజులన్నీ గడిచిపోయాయి. నిన్ను మరచానని మాత్రం అనుకోవద్దు నిత్యా! భరించలేనంత ఒంటరితనంలోనూ, సహించలేనంత బాధలలోనూ మొట్టమొదటిసారిగా నువ్వే గుర్తువస్తావు. నీకు తెలుసు కదా, కష్టంలో గుర్తు వచ్చేవారే అసలైన ఆత్మీయులు. దీన్నిబట్టి నా మనసులో నీకెలాంటి స్థానం వున్నదో అంచనా వేసుకో!

ప్రస్తుతం ఇంట్లో ఒంటరిగా వున్నాను, ఇక్కడ పనివారెవరూ ఉండరు. మావారు, మా అమ్మాయిని తీసుకుని ఏదో పార్టీకంటూ వెళ్ళారు. నాకు యిష్టం లేక వెళ్ళలేదు. వెళ్ళే ముందు దానికో పెద్ద గొడవ. నన్నూ రమ్మంటారు. ఆ పార్టీలు ఎంత రోటీనుగా, ఎంత కృత్రిమంగా వుంటాయో నీకు తెలీదు నిత్యా! సీతాపురంలో పేరంటాళ్ళు, పట్టుచీరల గరగరలు, కమ్మని పలకరింపులు, తియ్యని ఆప్యాయతలు రుచి చూసిన నాకు ఇక్కడి వాతావరణంలోని చేదు నచ్చటం లేదు. ఎంతసేపూ వారి డబ్బుని, హోదాని చూపించుకోవాలనే తపన తప్ప అసలైన మనసులు, మమతలు ఏవీ ఇక్కడ? పార్టీల పేరు చెప్పి తాగటం, అర్థరాత్రి

దాటిన తర్వాత తప్పతాగి ఇంటికొచ్చి అలసిపోయి పడుకోవటం, మర్నాడంతా హేంగోవరు. ఆ మర్నాడు యథాప్రకారంగా మళ్ళీ ఆఫీసు పని - ఇలా గడిచిపోతాయి ఇక్కడి రోజులు. మావారు పోనీ ఈ రకం జీవితానికి అలవాటు పడ్డారు. కనీసం బేబీనయినా మన సంప్రదాయాల ప్రకారం పెంచుదామన్న నా ఆశ అడియాసలాగానే వుండిపోయింది. పదహారేళ్ళు దాటిన పిల్ల ఒళ్ళంతా కనపడేలాగా ఆ బట్టలేమిటి? నల్లని, ఒత్తయిన జుట్టుని మెడలదాకా కత్తిరించటానికి చేతులెలా వచ్చాయి? కళ అయిన ఆ ముఖంలో ఎర్రటి కుంకుమ బొట్టు ఎంత అందాన్ని ఇస్తుంది? చక్కగా మన పద్ధతి ప్రకారం పట్టు పావడా, ఓణీ వేసుకుని తెలుగువారి సంప్రదాయం ప్రకారం ముస్తాబయితే ఎంత అందంగా ఉంటుంది? అసలు దానికి తెలుగు గుర్తు వుందా? మేము తెలుగులో మాట్లాడినా అది ఇంగ్లీషులోనే జవాబిస్తుంది. మావారు కూతురి తెలివితేటల్లో, చదువులో నేర్పరితనానికి మురిసిపోతారే తప్ప చదువు, తెలివితో పాటు మాట, తీరు, నడవడిక కూడా ముఖ్యమన్న విషయం మరచిపోయారు. నేనేమన్నా చెపుదామన్నా నన్ను నోరెత్తనీయరు. ఏ నిమిషంలో ఏ వార్త వినాల్సి వస్తుందో, ఏ ఘడియలో ఏ బురదలో కాలు వేస్తుందో, ఏ క్షణంలో ఏ ఆపద మీద పడుతుందో అన్న భయంతో దినదినగండం నూరేళ్ళు ఆయువులాగా రోజులు గడిపేస్తున్నాను. నేను ఉద్యోగం చెయ్యటం మావారికి ఇష్టం లేదు. తనకీ, తన కూతురికీ సేవలలో భంగం వస్తుందేమోనని భయం. ఇంట్లో పనివారు లేకపోవటం ఎంత మన పని మనమే చేసుకోవాలన్నా కఠినమైన పని ఏదీ లేనందువలన ఇంటి పనులు, వంట పనులు చకచకా పూర్తయిపోతాయి. శరీరానికి శ్రమ అనిపించదు. బజారు పనులు కూడా కారులో వెళ్ళి రావటం వలన తేలికగా పూర్తవుతాయి. దానితో కావలసినంత తీరుబడి నాకు. బేబీ నెలల గుడ్డుగా వున్నప్పుడే బాగుండేది. పూర్తిగా నా చేతిలో వుండేది కాబట్టి దాని పనులతోనే నా టైమంతా గడిచిపోయేది. కానీ దానికి వయసు వస్తున్నకొద్దీ మావారు దానిమీద సర్వాధిపత్యాలూ తీసేసుకుని దానికి నేను సేవలు చేసే పనిమనిషిగా మాత్రమే కాక, ప్రేమించి దాని మంచి కోసం తపించి జీవించే తల్లినన్న సంగతి పూర్తిగా మరిచారు. నేను జీవితంలో అన్నిటికన్నా ముఖ్యమనుకున్న మావారు, బేబీ ఈ తీరు అయిన తరువాత ఇంక నాకు దేంట్లోనూ ఆసక్తి లేదు. ఇలాంటి ఒంటరితనాల్లో గడిపేస్తున్న నాకు నా సీతాపురం జీవితం గుర్తువస్తూ వుంటుంది. ఆ రోజులే బాగుండేవి నాకు. ఏ

# సర్‌ప్రైజ్ సంతోషం

రాత్రంతా నిద్ర పట్టలేదు పరాగ్‌కి. ఆ రోజు సాయంత్రం జరిగిన సర్‌ప్రైజ్ పార్టీలోని విశేషాలన్నీ మాటిమాటికీ గుర్తొచ్చి నిద్ర దూరం అయింది అతనికి. వాళ్ళ స్నేహితులొకరి అబ్బాయి హైస్కూల్ గ్రాడ్యుయేషన్ పార్టీ అది. కానీ ఆ పార్టీ హైలైట్ అంతా వాళ్ళు తమ కొడుక్కి ఇచ్చిన సర్‌ప్రైజ్ గిఫ్ట్‌లో వుంది. హైస్కూల్ అయిన తర్వాత ఆ అబ్బాయికి డైరెక్ట్‌గా 7-ఇయర్ మెడికల్ ప్రోగ్రామ్‌లో అడ్మిషన్ వచ్చింది. ఆ సంతోషంలో వాళ్ళ అబ్బాయి కోసం ఒక మంచి కారు గ్రాడ్యుయేషన్ గిఫ్ట్‌గా ఇచ్చారు. ఆ విషయం ఆ అబ్బాయికి తెలీదు. అది ఒక సర్‌ప్రైజ్ అతనికి. దాన్ని చూడగానే ఆ అబ్బాయిలో కలిగిన ఆశ్చర్యం, సంతోషం, ఆ కళ్ళల్లో మెరిసిన మెరుపులు, వెలుగులు పరాగ్‌కి ఎంత ప్రయత్నించినా మరుపుకి రావటం లేదు. అసలు సర్‌ప్రైజ్‌లాగా ఇవ్వటం వల్లనే ఆ గిఫ్ట్‌కి వాల్యూ ఎక్కువైందని, ఆ ఆనందం పదింతలుగా పెరిగిందని పరాగ్‌కి అర్థం అయి పోయింది. అసలు కిటుకంతా గిఫ్ట్‌లో కంటే అదిచ్చిన సర్‌ప్రైజ్‌లోనే వుందని పదే పదే అనుకున్నాడు మనసులో. కలత నిద్రలో మెలకువ వచ్చినప్పుడల్లా పక్కన తిరిగి చూస్తే సరాగ ప్రశాంతంగా నిద్రపోతూ కనిపించింది. ఏమైనా సరే, తను కూడా ఏదన్నా చేసి సరాగని సర్‌ప్రైజ్ చేయాలి. తనివ్వబోయే గిఫ్ట్ కంటే కూడా ఆ సర్‌ప్రైజ్ వల్లనే సరాగకి ఎక్కువ ఆనందం కలగాలి. ఆ ఆనందంలో తను తలమునకలవ్వాలి. సరాగ ఆనందమే తన ఆనందం. ఇలా ఆలోచించిన తర్వాత మనసులోని అలజడి తగ్గి కాస్త కునుకుపట్టింది పరాగ్‌కి.

మరుసటి ఉదయం లేచినప్పటినుండీ ఆలోచిస్తున్నాడు పరాగ్ సరాగకి ఏం సర్‌ప్రైజ్ ఇవ్వాలి, ఎలా ఇవ్వాలి అని. ఏవేవో ఆలోచనలు వస్తున్నాయి, పోతున్నాయి, కానీ ఒక్కటీ నచ్చటం లేదు. అబ్బే, అది కాదు, అది సరాగని సర్‌ప్రైజ్ చెయ్యదు. అబ్బే, ఇది కాదు, సరాగ అతి తేలికగా దీన్ని వూహించేస్తుంది, ఇది పనికిరాదు అని అనుకొంటున్నాడు ఏ ఆలోచన వచ్చినా. రెండు రోజులు ఎడతెరిపి లేకుండా ఆలోచించిన తర్వాత చివరికి ఒక నిర్ణయానికి వచ్చాడు.

పరాగ్ ఆ రోజు ఆఫీసునుండి ఎంతో ఉత్సాహంగా ఇంటికి వచ్చేసరికి సరాగ వంటపని పూర్తిచేసుకుని సోఫాలో కూర్చుని ఏదో పుస్తకం చదువుకుంటోంది. చేతిలో వున్న ప్యాకెట్టు అక్కడ పెట్టి అతను బట్టలు మార్చుకుని వచ్చేసరికి సరాగ వేడి వేడి కాఫీ రెడీ చేసింది.

“సరూ, నీ కోసం ఏం తెచ్చానో తెలుసా?” సరాగకి ఎంతో ఇష్టమైన రంగులో తను కొన్న చీరని చూడగానే ఆమె ముఖంలో కనిపించబోయే ఆశ్చర్యం, సంతోషాన్ని వూహించుకుంటూ ఎంతో హుషారుగా అడిగాడు పరాగ్. సర్‌ప్రైజ్‌కి మొదటి మెట్టు అదివ్వబోయే ముందు ఎదుటివారిని బాగా వూరించటమే అని పరాగ్‌కి తెలిసిపోయింది.

“తెలుసు, సిల్క్ ప్యాలెస్‌లోంచి ఒక మంచి చీర తీసుకొచ్చారు. అవునా?” అంది సరాగ.

“నీకు… నీకు… నీకెలా తెలుసు?” అప్పుడు ఆశ్చర్యపోవటం పరాగ్ వంతయింది.

“ఎలా తెలుసేమిటండీ? ఇక్కడ పెట్టిన ప్యాకెట్టు మీద లేబిల్ అంత పెద్దగా, స్పష్టంగా కనిపిస్తుంటేనూ!” ప్యాకెట్టు విప్పి చీరను బైటికి తీస్తూ అంది సరాగ. “చీర చాలా బాగుంది. నాకిష్టమైన రంగులో చీర కొన్నందుకు చాలా చాలా థేంక్స్. కానీ ఇదే రంగులో నాకు ఆల్‌రెడీ చీర ఉందిగా! అయినా హఠాత్తుగా నాకు చీర కొనాలనే కోరిక మీకెందుకు కలిగిందబ్బా!” సరాగ ప్రశ్నల వర్షం కురిపిస్తోంది. తను ఇవ్వదల్చుకున్న సర్‌ప్రైజ్ ఇలా ఫెయిల్ అవటంతో పరాగ్‌కి చాలా ఆశాభంగం అనిపించింది. అతనేమీ సమాధానం చెప్పలేదు. కొంచెం జాగ్రత్తగా వుండాల్సింది, పొరపాటయిపోయింది అనుకుంటూ మనసు చిన్నబుచ్చుకుని మౌనంగా అక్కడినుండి వెళ్ళిపోయాడు.

# మరో జీవితం

హాలంతా లైట్లతో ధగధగా మెరిసిపోతోంది. కళ్ళు మిరుమిట్లు గొలిపేంత వెలుతురుగా, ఇది రాత్రి కాదు, పగలే సుమా అనిపించేట్లుగా వుంది. ఎక్కడ చూసినా జనమే! ఇసక వేస్తే రాలనట్లుగా ఎంతోమంది ఆహూతులతో నిండిపోయింది ఆ స్థలం అంతా. హడావిడిగా అతిథులందరూ అటు ఇటు తిరిగేస్తున్నారు. కొంతమంది గుంపులు గుంపులుగా గుమిగూడి సోషలైజ్ చేస్తున్నారు. ఇంకొంతమంది వచ్చిన అతిథులను రిసీవ్ చేసుకుని వారికి సాదర సత్కారాలు చేయటంలో నిమగ్నమయ్యారు. పిల్లలు వాళ్ళ ఆటపాటల లోకంలో వాళ్ళు వున్నారు. అక్కడి ఆహూతులలో ఇండియన్స్‌తో పాటు చాలామంది అమెరికన్స్ కూడా వున్నారు. రకరకాల వయసులలో వున్నవారందరినీ చూస్తుంటే తూర్పు, పడమరల సంగమం అంటే ఇదే సుమా అనిపిస్తోంది ఎవరికైనా. ఎక్కడ చూసినా 'హ్యాపీ 25 వెడ్డింగ్ యానివర్సరీ', 'కంగ్రాట్యులేషన్స్ హ్యాపీ ఎంగేజ్‌మెంట్ అనంత్ & సాహ, అనిత & రాబిన్' అన్న బేనర్‌లు కనిపిస్తున్నాయి.

"వీణగారు ఎంత అదృష్టవంతులో! కొడుకు, కూతురు ఇద్దరూ డాక్టర్లవటమే కాకుండా వారికి నచ్చినవారిని కూడా డాక్టర్లనే ఎన్నుకున్నారు. ఈడుజోడుగా రెండు జంటలూ చూడటానికి ఎంత బాగున్నాయో" అని ఎవరో అంటూ వుంటే "ఈ రెండు జంటలకీ ఏమాత్రం తీసిపోదు వీణ, జీసస్‌గారి జంట" అని ఇంకెవరో అంటున్నారు. "ఈ జంటలన్నిటిలోనూ లేని హుందాతనంతో దిష్టి తగిలేలాగా కళకళలాడుతోంది వీణగారి తల్లితండ్రుల జంట" అని ఇంకొకరు గుర్తుచేశారు.

వెంటనే "అవును" అన్నారు ముక్తకంఠంతో చాలామంది. "తల్లితండ్రుల 25 వెడ్డింగ్ యానివర్సరీ, పిల్లలిద్దరి ఎంగేజ్‌మెంట్‌లు ఇలా ఈ మూడు ముచ్చట్లని పెద్ద పెళ్ళిలాగా ఇంత భారీ హంగామాలతో జరుపుకోవటం ఇంతకుముందు నేను ఎప్పుడూ వినలేదు. కనలేదు. ఇలా అన్నీ కలిసిరావటానికి ఎంత అదృష్టం చేసుకోవాలో" అంటున్నారు ఇంకెవరో. దీనికి కూడా "అవును" అన్నారు చాలామంది ఏకకంఠంతో. "వీటన్నిటినీ మించిన అదృష్టం ఈ సందడి, సంరంభాలని చూసి సంతోషించటానికి ముసలివారైనా తల్లితండ్రులు బతికుండటం, ఈ వయసులో కూడా దూరాభారమని సందేహించకుండా ఇండియా నుండి అమెరికా రాగలగటం కూడా నిజంగా వీణగారి అదృష్టమే" అంటూ ఇంకొంతమంది గుర్తుచేశారు. "ఎన్నాళ్ళ క్రితమో జరిగిన విషయాలు ఇప్పుడు గుర్తు చేసుకోవటం అనవసరం కానీ వీణగారు తన మొదటి మొగుడికి డివోర్స్ ఇచ్చి జీసస్‌లాంటి మంచివాడిని మళ్ళీ పెళ్ళి చేసుకోవటం మంచిపనే అయింది. అమెరికన్ అయితే ఏం, అతి ఉత్తముడు జీసస్" అంటున్నారు ఇంకెవరో గుసగుసగా.

అందరూ ఇలా రకరకాలుగా మాట్లాడుకుంటూ ఫలహారాలు పూర్తిచేస్తున్నారు. ఇంతలో స్టేజ్ మీదనుండి మైకులో అనంత్ గొంతు వినిపించింది. "లేడీస్ అండ్ జంటిల్‌మెన్, మే ఐ ప్లీజ్ హావ్ యువర్ అటెన్షన్" అంటూ. పార్టీ ఏర్పాట్లన్నీ చూసి ఎవరో కొంతమంది తప్ప మిగిలిన అందరూ వారికని కేటాయించిన టేబుల్స్ దగ్గర కూర్చున్నారు. అందరి దృష్టి స్టేజ్‌పైనే వుంది. స్టేజ్‌పైన దృశ్యం కన్నులకింపుగా వుంది. మూడు తరాలకి సంబంధించిన నాలుగు జంటలు వయసువారీగా కూర్చున్నారు. అనంత్ మాత్రం మైకు చేతిలో పట్టుకుని నిలబడ్డాడు. హడావిడి సద్దుమణిగి హాలంతా పూర్తి నిశ్శబ్దం ఏర్పడ్డాక చక్కటి ఇంగ్లీషులో మాట్లాడటం మొదలెట్టాడు.

"లేడీస్ అండ్ జంటిల్‌మెన్, మా ఆహ్వానాన్ని మన్నించి మీ అమూల్యమైన సమయాన్ని మాకోసం వెచ్చిస్తూ ఇవాళ ఇక్కడకు వచ్చిన అతిథులందరికీ మా ఫ్యామిలీ తరఫున నేను ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మీ అందరికీ తెలుసు. ఇవాళ మా కుటుంబానికి చాలా ప్రత్యేకమైన రోజు. మా తల్లిదండ్రుల 25వ వెడ్డింగ్ యానివర్సరీ నేను, అనిత చేస్తోంటే, మా ఇద్దరికీ మాకు నచ్చినవారితో ఎంగేజ్‌మెంట్ సెలబ్రేషన్స్ మా అమ్మా, నాన్న చేస్తున్నారు. ఇలా అన్నీ ఒకేసారి

# మార్పు

ప్రీతికి చాలా కోపం వచ్చేసింది. అయినా సరే సాధ్యమైనంతగా కోపాన్ని అదుపులో పెట్టుకుని అనునయంగా మాట్లాడటానికి ప్రయత్నించింది. "గిరీ! నీ ప్లాను బాగానే వుంది కానీ అది తీరటానికి చేసే నిరీక్షణలో మన బంగారంలాంటి కాలం వ్యర్థంగా గడచిపోతోంది. ఉయ్ ఆర్ లూజింగ్ ప్రషస్ టైమ్. తెలుస్తోందా నీకు?" అని అడిగింది మెల్లిగానే.

"ఏమీ ఫరవాలేదు, ఒకటి రెండేళ్ళలో కొంపలేవీ మునగవు. నువ్వు అనుకున్నంత ఆపదేమీ ముంచుకు రాదు. నువ్వు భయపడుతున్నట్లు ఆకాశం ఏవీ విరిగి మీద పడదు" గిరి టక్కున సమాధానం చెప్పేశాడు.

"ఒకటి రెండేళ్ళే అని ఏమన్నా గ్యారంటీ వుందా?" ప్రీతికి మళ్ళీ కోపం వచ్చేస్తోంది.

"అబ్బా! ప్రీతీ! అమెరికా వెళ్ళిన తర్వాత కానీ పిల్లల సంగతి ఆలోచించటం జరగదని పెళ్ళికి ముందే చెప్పాను కదా! నువ్వు ఒప్పుకున్నావు కూడాను అప్పుడు. గుర్తుందా?" గుర్తు చేశాడు గిరి.

ఆ మాట నిజమే! కోర్ట్‌షిప్ డేస్‌లోనే గిరి స్పష్టంగా చెప్పేశాడు తనకి అమెరికా వెళ్ళే వుద్దేశం వున్నట్టు, ఆ తర్వాతే పిల్లల సంగతి ఆలోచించ దలుచుకున్నట్టూ. గిరి అన్నట్టుగా దానికి ప్రీతి అంగీకరించిన మాట కూడా నిజమే. కానీ అప్పుడు అమెరికాలో పరిస్థితి వేరుగా వుండేది. ఉద్యోగాలు తేలికగా

దొరికేవి. పెద్ద డిగ్రీలు లేకపోయినా చిన్న చిన్న కంప్యూటర్ కోర్సులు చేసిన వాళ్ళు కూడా మంచి వుద్యోగాలు సంపాదించి బోలెడంత డబ్బులు గడించేవారు. అందుకే అతి త్వరలో వాళ్ళకి కూడా అమెరికా వెళ్ళే సువర్ణావకాశం వచ్చేస్తుందని ఎంతో ఆశపడ్డారు. కానీ ప్రపంచంలో ఎవ్వరూ వూహించని విధంగా అక్కడ ఎకానమీ చాలా గట్టి దెబ్బ తినటం, యుద్ధం రావటం, దానివలన జాబ్ మార్కెట్ మరీ ఘోరంగా అయిపోవటం జరగటంతో వాళ్ళ ప్లాన్ అనుకోకుండా పాడయింది. అయినా గిరి అమెరికా అమెరికా అని జపం చేయటం మాత్రం మానలేదు. అవకాశాల కోసం ఆశపడటం అంతకంటే మానలేదు. కానీ ప్రీతి మాత్రం పిల్లల కోసం తపించటం మాత్రం మానలేకపోతోంది. ఆడదైనందువలన తల్లినవ్వాలన్న తపన, ఆతురత సహజంగానే ఆమెకి ఎక్కువగా వున్నాయి. వెళ్తామో, లేదో తెలీక, ఒకవేళ వెళ్ళినా ఎప్పుడు వెళ్తామో తెలీని విషయానికి పిల్లల్ని కనటం అన్న అతి ముఖ్యమైన విషయాన్ని ముడి పెట్టటం చాలా అవివేకంగా అనిపిస్తోంది ఆమెకి. పెళ్ళికి ముందు ఒకటి అనుకుని గిరి పెట్టిన షరతుకు ఒప్పుకుంటే ఆ తర్వాత ఇంకోటి జరిగింది. అయితే ఒకసారి ఒప్పుకున్నామని ఇంక ఎప్పటికీ ఆ నిర్ణయానికి బందీగా వుండాలా? పరిస్థితులనుబట్టి అవసరమైతే నిర్ణయాలని మార్చుకోవటం తెలివైన పని కదా అని ఆలోచిస్తోంది ప్రీతి.

"గిరీ! కాలిఫోర్నియాలో నుండి నా స్నేహితురాలు ఈమెయిల్ చేసింది. వాళ్ళ వుద్యోగాలకి కూడా ముప్పు వచ్చేట్టుగా వుంటే ఇక్కడి ప్రాజెక్టులలో ఏవన్నా అసైన్‌మెంట్స్ దొరుకుతాయేమోనని ప్రయత్నిస్తున్నారుట. అసలు అక్కడ చాలామంది నిలకడ అయిన వుద్యోగం కనుక దొరికితే ఇండియా వచ్చేయటానికి కూడా సిద్ధంగా వున్నారుట. ఈ ఘోర పరిస్థితులలో మనకి వుద్యోగాలు వచ్చి, వీసాలు దొరికి ఎప్పటికి వెళ్ళగలమో తెలీదు. అందుకని నా మాట విని..." ఆమె మాట ఇంకా పూర్తికాలేదు. పక్కకు తిరిగి చూస్తే గిరి ఆదమరచి నిద్రపోవటం చూసి ఇంక మాట్లాడటం ఆపేసింది ప్రీతి. అసహాయత్వం, బాధ, కోపం, అశాంతి... వీటన్నిటితో నిద్రపట్టక చాలాసేపు అటూ ఇటూ దొర్లి ఎప్పటికో నిద్రపోయింది.

మర్నాడు ఇద్దరూ ఆలస్యంగా నిద్ర లేచారు. రాత్రి జరిగిన వాదులాట ఇంకా గుర్తుంది ప్రీతికి. అందుకే మౌనంగా తన పని చేసుకుంటోంది. ఆదివారమని గిరి కూడా అన్ని పనులూ తీరికగా చేసుకుంటున్నాడు.

# విలువలు

**బ**యట కారు ఆగిన శబ్దానికి సోఫాలో కునికిపాట్లు పడుతున్న రేణుక వులిక్కిపడి లేచింది. కిటికీ కర్టెన్లు పక్కకు లాగి చూస్తే బయట నవీన్ కనిపించాడు. ఏదో కారు ఆగి వుంది. ఎవరో ఒక అమ్మాయి, చీకట్లో ముఖం స్పష్టంగా కనిపించటం లేదు. కానీ వేసుకున్న దుస్తులు, బ్లాండ్ హెయిర్‌ని బట్టి అమెరికనే అని తెలుస్తోంది. ఆ అమ్మాయిని చేతుల్లోకి తీసుకుని పెదవులపై ముద్దు పెట్టుకుని "గుడ్ నైట్, బై హనీ" అంటున్నాడు నవీన్. చూస్తున్న రేణుక ఒక్కసారి వులిక్కిపడింది. పొరపాటు పడుతున్నానేమో అనుకుని కళ్ళు నులుముకుని ఇంకోసారి మళ్ళీ చూసింది. ఇంతలో ఆ అమ్మాయి కూడా బై చెప్పేసి కారులో కూర్చుంది. కారు వెళ్ళిపోగానే నవీన్ లోపలికి వచ్చాడు.

"అరె, నువ్వింకా నిద్ర పోలేదా?" అన్నాడు రేణుకను చూస్తూ.

"ఎవరా అమ్మాయి?" అడిగింది రేణుక నవీన్ ప్రశ్నకి సమాధానం చెప్పకుండానే. తనకు తెలీకుండానే రేణుక గొంతులో కొంచెం కోపం, కొంచెం ఆరాటం కలగా పులగంగా వినిపించాయి.

"ఎవరు? ఓ తనా! సిండీ అమ్మా! నా క్లాస్‌మేట్. పార్టీ అయిపోగానే నాకు రైడ్ కావాలంటే ఇచ్చింది. నన్ను వాకిట్లోనే దించేసి వెళ్ళిపోయింది" చాలా క్యాజువల్‌గా అన్నాడు నవీన్.

"ఉత్త క్లాస్‌మేటే అయితే మరి అంత సన్నిహితంగా వున్నావెందుకు?"

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Akala+Vasantam](http://kinige.com/book/Akala+Vasantam)**

* * *